క్లుప్తంగా

రేపు ఉచిత ఓపీ సేవలు

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగులకు పట్టణంలోని ఎస్‌వీఆర్ కిడ్నీ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో గురువారం ఉచిత ఓపీ సేవలు అందించనున్నట్లు రిటైర్డు ఉద్యోగుల సంఘం సూర్యాపేట మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కిడ్నీ, గ్యాస్, న్యూరో సంబంధిత వ్యాధులకు నిర్వహించే వైద్య పరీక్షలకు రిటైర్డు ఉద్యోగులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న క్రైస్తవులు

ఆత్మకూర్(ఎస్) : క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలోని మక్తాకొత్తగూడెంలో పాస్టర్ కోట శ్యాంసోను, రత్నకుమారి ఆధ్వర్యంలో మంగళవారం పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం గోపి, నిర్మల ఎల్లమ్మ, తిప్పర్తి సాల్మన్ రాజు, కీర్తన, గడ్డం పవన్, గంగారపు తరుణ్, శృతి, పుణ్యమ్మ, కోట భరత్, గంగారపు సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులపాటు నీటి సరఫరాలో అంతరాయం

సూర్యాపేట : సూర్యాపేట పట్టణానికి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసే ఇమాంపేటలోని మోటార్‌కు మరమ్మతు జరుగుతున్నందున పట్టణానికి సరిపడా నీరు రావడం లేదని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. పట్టణానికి రెండు రోజుల పాటు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చివ్వెంల : కుడకుడలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ మల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతు నేపథ్యంలో అంతరాయం కలుగనున్నట్లు తెలిపారు. వినాయక్ నగర్, స్నేహనగర్, పీఎస్ఆర్, జీఎంఆర్, ఎస్సీ కాలనీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అంతరాయం ఏర్పడనున్నట్లు పేర్కొన్నారు. ఆయా కాలనీల ప్రజలు సహకరించాలని కోరారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు



మట్టిని తరలిస్తున్న ప్రదేశాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

మద్దిరాల : ప్రభుత్వ భూముల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. చిన్ననెమిల ఆవాసం శ్యాముల్ తండాలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిని, గ్రానైట్‌ని తరలిస్తున్నట్లు తమ దృష్టికి రావడంతో మంగళవారం స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. అలాగే ముకుందాపురంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో వీబీకే రైతులను ఇబ్బందులు పెడుతున్నట్లు తెలియడంతో ఆ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వహీద్, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద మృతుడికి నివాళి



లక్ష్మణ్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ జెడ్పీటీసీ వీరప్రసాద్ యాదవ్

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన డ్రైవర్ వేముల లక్ష్మణ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతడి మృతదేహాన్ని మంగళవారం మాజీ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు మెండె సురేష్, కసనబోయిన రాజు, దబ్బెటి నరేష్, పస్తాల సోమయ్య, లొడంగి లింగరాజు, మంచాల రామ్మూర్తి, లక్ష్మణ్, బింగి సాయి తదితరులు ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

మోతె : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 13న చేపట్టబోయే మాదిగల మహాగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఉప్పుల వినోద్ మాదిగ కోరారు. మంగళవారం మోతె మండల కేంద్రంలో మాదిగల మహాగర్జన కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మాదిగలు పోరాటం చేయాలన్నారు. ఈ నెల 13న రావిపహాడ్ నుంచి బైక్ ర్యాలీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఇన్‌చార్జ్ బానాల ఇబ్రహీం, నడిగూడెం మండల అధ్యక్షుడు కొత్తపల్లి నరసింహా, ఉబ్బపల్లి నాగరాజు, సందీప్, సురేష్, నవీన్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

అర్ధాకలితోనే చదువులు!



ఏనుబాముల పాఠశాలలో విద్యార్థులకు స్నాక్స్ అందిస్తున్న ఉపాధ్యాయులు

- ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు
- అల్పాహారం పంపిణీకి దాతల సాయం కోసం విద్యార్థుల ఎదురుచూపు

ఆత్మకూర్(ఎస్) : పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతుండటంతో మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో 10వతరగతి విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం పాఠశాల వదిలిన తర్వాత ఐదు గంటల వరకు ప్రత్యేక తరగతులను ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నారు. కాగా ప్రత్యేక తరగతులకు వచ్చే విద్యార్థులకు టిఫిన్ సౌకర్యం లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతూ పస్తులతో పాఠాలు వినాల్సి వస్తోంది. ప్రత్యేక తరగతులకు హాజరయ్యే పదో తరగతి విద్యార్థులకు గత సంవత్సరం కలెక్టర్ ప్రత్యేక నిధుల ద్వారా స్నాక్స్ అందించే ఏర్పాట్లు చేశారు. కానీ ఈసారి ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో విద్యార్థులకు ఉపవాసం తప్పడంలేదు.

399 మంది విద్యార్థులు..

ఆత్మకూరు వ్యాప్తంగా 12 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలతో పాటు ఒక ప్రైవేటు పాఠశాల ఉన్నాయి. అన్నింటిలో కలిపి మొత్తం 399 మంది విద్యార్థులు పదవ తరగతి చదువుతున్నారు. వీరంతా ఉదయం, సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నారు.

ఉపాధ్యాయులే స్వచ్ఛందంగా ముందుకొచ్చి..

ప్రత్యేక తరగతుల సమయంలో ఆకలితో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన కొంతమంది ఉపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో స్నాక్స్ అందిస్తున్నారు. ఏనుబాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20 మంది విద్యార్థులు పదో తరగతి ప్రత్యేక తరగతులకు హాజరవుతుండగా వారికి పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు అందరూ కలిసి ఉదయం, సాయంత్రం స్నాక్స్ అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. అలాగే అన్ని పాఠశాలల్లో దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు స్నాక్స్ అందించాలని పలువురు కోరుతున్నారు.

దాతలు సహకరించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. విద్యార్థులకు స్నాక్స్ అందించడంపై ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాలేదు. దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం స్నాక్స్ అందజేయాలి.

\- ధారాసింగ్, ఎంఈఓ

దివ్యాంగుల పాఠశాల పరిశీలన



దివ్యాంగ విద్యార్థులతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి

చివ్వెంల : అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కాసరాబాద గ్రామ శివారులోని అపూర్వ దివ్యాంగుల రెసిడెన్షియల్ పాఠశాలను సూర్యాపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులలో కొంతసేపు గడిపారు. అనంతరం ప్రిన్సిపల్‌తో మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు నూకల సుదర్శన్ రెడ్డి, డపుకు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ పునఃప్రతిష్ఠకు ఏర్పాట్లు

అర్వపల్లి : అర్వపల్లిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ పునఃప్రతిష్ఠకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు బందెల అర్వపల్లి చెప్పారు. విగ్రహ పునఃప్రతిష్ఠపై మంగళవారం అర్వపల్లిలో అధికారులతో మాట్లాడారు. గతంలో అర్వపల్లిలో జాతీయ రహదారుల విస్తరణ సందర్భంగా మెయిన్‌రోడ్డులో ఉన్న విగ్రహాన్ని తొలగించి తహసీల్దార్ కార్యాలయంలో ఉంచామని తెలిపారు. అయితే రోడ్ల విస్తరణ పూర్తయినందున తిరిగి విగ్రహాన్ని స్థానికంగా అనువైన ప్రదేశంలో పునఃప్రతిష్ఠించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ పగిడిమర్రి రామ్మూర్తి, జిల్లా అధ్యక్షుడు దాసరి భిక్షం, నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు అల్లెయ్య పాల్గొన్నారు.

వివరాల సేకరణలో పొరపాట్లు జరగొద్దు



పెన్‌పహాడ్ : మాట్లాడుతున్న ఎంపీడీఓ

పెన్‌పహాడ్ : ఇందిరమ్మ ఇళ్ల యాప్ ద్వారా క్షేత్రస్థాయి వివరాల సేకరణలో పొరపాట్లకు తావులేకుండా చూడాలని తహసీల్దార్ లాలు, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, టీఏలకు నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులెవరూ నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు తెలిపారు. దరఖాస్తులను నిశితంగా పరిశీలిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు యాప్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్యుమరేటర్లకు సహకరించాలి

సూర్యాపేట : ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసేందుకు వచ్చే ఎన్యుమరేటర్లకు వివరాలు అందించి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కోరారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బుధవారం నుంచి గృహాలకు వచ్చే అధికారులకు తెల్ల రేషన్‌కార్డు, ప్లాట్ డాక్యుమెంట్, ఆధార్‌కార్డు వివరాలను లబ్ధిదారులు అందుబాటులో ఉండి తెలియజేయాలన్నారు.

పాఠశాలల్లో సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం



చివ్వెంల : క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న మండల ప్రత్యేకాధికారి జగదీశ్వర్ రెడ్డి



పెన్‌పహాడ్ : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న తహసీల్దార్, ఎంపీడీఓ

పెన్‌పహాడ్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని తహసీల్దార్ లాలు, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంజీవయ్య, ఎంఈఓ నకిరేకంటి రవి, ఉపాధ్యాయులు ఆనందభాస్కర్, పీడీలు రామ్మోహనచారి, రవి, సునీత, బండి మధుసూదన్‌రెడ్డి, జానకి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

చివ్వెంల : విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని మండల ప్రత్యేకాధికారి కె.జగదీశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం సీఎం కప్ 2024 మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఉత్తమ ప్రదర్శన కనబర్చిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు తమ పేరు నమోదు చేసేకోవాలని సూచించారు. ఈ క్యాక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్, ఎంపీఓ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : సీఎం కప్ క్రీడలలో భాగంగా జాజిరెడ్డిగూడెం జరిగిన బయోసైన్స్ టాలెంట్ టెస్టులో అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన సీహెచ్. సుష్మ ఇంగ్లిష్ మీడియంలో ప్రథమ బహుమతి, పర్సాయపల్లి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఎం. సిరిచందన తెలుగు మీడియంలో ప్రథమ బహుమతి సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. మండల స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకున్న వీరికి ఎంఈఓ బాలు నాయక్ షీల్డులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగయ్య, గౌతమి పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టు



తిరుమలగిరి : అరెస్టయిన ఆశా వర్కర్లు



ఆత్మకూర్ (ఎస్)లో..

తిరుమలగిరి : ఆశా వర్కర్లు అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో ముందస్తుగా స్థానిక పోలీసులు మంగళవారం ఆశా వర్కర్లను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా నెలకు రూ.18వేల వేతనం ఇవ్వాలని కోరారు. ఈఎస్ఐ, పీఎఫ్, హెల్త్ ఇన్సూరెన్సు అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు విజయ, కళమ్మ, భద్రమ్మ, చైతన్య, స్వరూప, మాధవి, రాధ, యాకలక్ష్మి, ధనమ్మ, మహేశ్వరి, వినోద, శారద, శోభారాణి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : చలో హైదరాబాద్ పిలుపు నేపథ్యంలో పోలీసులు ముందస్తుగా ఆశా కార్యకర్తలను అరెస్ట్ చేశారు. అంతకుముందు ఆశా కార్యకర్తలు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అర్వపల్లిలో మంగళవారం నిరసన తెలిపారు. అరెస్టయిన వారిలో పగిడిమర్రి పద్మ, సుధ, అన్నపూర్ణ, కవిత, అరుణ, నాగమ్మ, సుజాత ఉన్నారు.

పెన్‌పహాడ్ : ఆశా వర్కర్లు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు మంగళవారం ముందస్తుగా మండలంలోని ఆశా కార్యకర్తలను అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఆశా కార్యకర్తలు సబిత, ఎన్. కవిత, సుజాత, జ్యోతి, రజిత, భద్రమ్మ, వనజ తదితరులు ఉన్నారు.

ఆత్మకూర్(ఎస్): అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో మండలంలోని ఆశా కార్యకర్తలను పోలీసులు మంగళవారం ముందస్తుగా అరెస్టు చేశారు.

మద్దిరాల : తమ జీతాలను పెంచాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మద్దిరాల మండల పరిధిలోని ఆశా కార్యకర్తలను మంగళవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



తుంగతుర్తి : వెలుగుపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



మద్దిరాలలో..

తుంగతుర్తి : బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లిరూపాన్ని మార్పు చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, రాములు, యాకోబ్, గుడిపాటి వీరయ్య, మల్లయ్య, శ్రీహరి, వెంకన్న, సోమేశ్, పరమేష్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : బీఆర్ఎస్ పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సూరినేని నర్సింహారావు, తిర్మల్‌రావు, వద్దాణం మధుసూదన్, జిలకర్ర చంద్రమౌళి, రావుల వెంకన్న, సురారపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం



తిరుమలగిరి : 108 వాహన సర్వీసులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



అర్వపల్లి : తిమ్మాపురం-కోడూరు మధ్య నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన నాలుగు 108 వాహనాలను మంగళవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలందరికీ ఉచితంగా వైద్యం అందించడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు. తుంగతుర్తిలో 100 పడకల ఆస్పత్రి, మోత్కూరులో 30 పడకల ఆస్పత్రి మంజూరైనట్లు తెలిపారు. తిరుమలగిరిలో 30 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, బీసీహెచ్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ నిర్మల్, వైద్యాధికారులు వందన, నాగరాజు, నగేష్, అమూల్య, సీహెచ్ఓ బిచ్చునాయక్, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, కిష్టునాయక్, పేరాల వీరేష్, సుంకరి జనార్దన్, అయిలమల్లు, సుధాకర్, లక్ష్మయ్య, వంశీ, అభిషేక్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నాణ్యతలో రాజీ పడొద్దు

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గంలో చేపట్టే రోడ్ల నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత విషయమై ఎలాంటి రాజీ పడొద్దని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. తిమ్మాపురం నుంచి సంగెం వరకు రూ.20కోట్లతో చేపట్టే రోడ్డు విస్తరణ పనులను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. వచ్చే ఏడాది మే నాటికి ఈ రహదారి నిర్మాణ పనులను పూర్తి చేయించనున్నట్లు చెప్పారు. అర్వపల్లి-కొమ్మాల రోడ్డు బీటీ రెన్యూవల్‌కు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. అలాగే కొమ్మాల జెడ్పీహెచ్ఎస్‌లో రికార్డులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజన మెనూ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అవిలయ్య, మాజీ సర్పంచ్‌లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, బైరబోయిన మహారాజు, సైదులు, అల్వాల వెంకట్‌స్వామి, బీరవోలు వాసుదేవరెడ్డి, శేఖర్‌రెడ్డి, బొడ్డు వెంకటనర్సు, కోటిరెడ్డి, గుడిపల్లి వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బాలరాజు, కిరణ్, రవి, పీఆర్ డీఈ బాబూరావు, ఏఈ లావణ్య, కుదురుపాక ఉదయ్, కుక్కడపు సైదులు, మాదగాని విక్రం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు

నూతనకల్ : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. మండల పరిధిలోని వెంకెపల్లి గ్రామంలో ఆవిష్కరించనున్న తెలంగాణ విప్లవ కవి బండి యాదగిరి విగ్రహాన్ని మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, సామ అభిషేక్‌రెడ్డి, ఇందుర్తి వెంకట్‌రెడ్డి, పసుల అశోక్‌యాదవ్, పాల్వాయి నాగరాజు, తొనుకునూరి సైదులుగౌడ్, సాదు రామకృష్ణారెడ్డి, దరిపెల్లి వీరన్న, చంద్రారెడ్డి, పన్నాల మల్లారెడ్డి, పాల్వాయి సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఎస్ఐ

తుంగతుర్తి : విద్యార్థులు పరీక్షలు అంటే మానసిక ఆందోళనకు గురికాకుండా ప్రణాళికతో చదవాలని ఎస్ఐ క్రాంతికుమార్ అన్నారు. మంగళవారం బండరామారం జెడ్పీహెచ్ఎస్‌లో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు కనపర్తి శ్రీనివాస్ నాయుడు సహకారంలో 10వ తరగతి విద్యార్థులకు భౌతికశాస్త్రం మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పి.వెంకన్న, ఉపాధ్యాయులు కోటయ్య, గీత, సుజాత, హాకీం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

అర్వపల్లి : తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని మండల సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. అర్వపల్లిలోని ఎమ్మార్సీ ఎదుట మంగళవారం కొద్దిసేపు రిలే నిరాహార దీక్షలు చేసిన అనంతరం వారు కలెక్టరేట్ వద్ద ధర్నాకు తరలివెళ్లారు. కార్యక్రమంలో టీఎస్ ఎస్‌యూఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, అధ్యక్షురాలు జి.నాగరాణి, వి.జానయ్య, వి.కవిత, చంద్రకళ, జ్యోతి, మంగమ్మ, సులోచన, బి.సైదులు, మురళీధర్‌రావు, ఆర్.విజయశ్రీ, వి.సరిత, సీహెచ్.రేణుక, స్వప్నమేరి పాల్గొన్నారు.

ఆలయం వద్ద కొబ్బరికాయల విక్రయానికి నేడు వేలం

ఆత్మకూర్(ఎస్) : దండు మైసమ్మ ఆలయం వద్ద కొబ్బరికాయలు అమ్ముకొనుటకు, తలనీలాల సేకరణకు బుధవారం బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ అధికారి కుశలయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో నిర్వహించిన వేలం పాట వాయిదాపడటంతో తిరిగి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు బహిరంగ వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

నూతనకల్ : మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో విద్యుదాఘాతానికి గురై గేదె మృతి చెందింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లి గ్రామానికి చెందిన గోరుగంటి ఉదయ్ తన గేదెను మంగళవారం రోజు మాదిరిగానే తన వ్యవసాయ క్షేత్రంలో మేత కోసం తీసుకెళ్లాడు. అయితే గేదె మేత మేస్తూ పొలం గట్టు వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలింది. దీంతో విద్యుదాఘాతం ఏర్పడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ రూ.80వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు.

పాఠశాలకు బీరువా బహూకరణ

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి, రిటైర్డు ఉపాధ్యాయుడు తల్లాడ కృష్ణమూర్తి మంగళవారం బీరువాను బహూకరించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు కృషిచేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది తల్లాడ కృష్ణమూర్తిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్‌కుమార్, మల్లారెడ్డి, దుర్గాప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

ముమ్మరంగా సభ్యత్వ నమోదు

మునగాల : తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం రెవెన్యూ సిబ్బందికి సభ్యత్వ నమోదును ముమ్మరం చేసినట్లు మునగాల తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు తెలిపారు. మునగాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పలువురు ఉద్యోగులకు ఆయన సభ్యత్వ నమోదు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు ఎస్.రామారావు, స్వప్న, సునీల్ గవాస్కర్, అశోక్, ప్రశాంత్, శ్రీను, శ్రీనివాస్, స్వప్న, రాగ వెంకటమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాతా



అవగాహన కల్పిస్తున్న కళాజాతా బృందం

నూతనకల్ : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సాంస్కృతిక సారథి టీమ్ లీడర్ ఈర్ల సైదులు కోరారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని బక్కహేమ్లా తండాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. అలాగే గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి సభ్యులు గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, పాలకుర్తి శ్రీకాంత్, డప్పు శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మంజుల, రాధ, ప్రవంతి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

వరి కొయ్యలతో భూసారం పెరుగుతుంది



ఆత్మకూర్(ఎస్) : రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి



మద్దిరాల : కుంటపల్లిలో..

ఆత్మకూర్(ఎస్) : వరి పొలాలను కోసిన తర్వాత రైతులు కొయ్యలను తగలబెట్టవద్దని, కొయ్యలను కలియదున్నడంతో భూసారం పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారిని దివ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మిడతనపల్లి గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరికొయ్యలను పొలంలో కలియదున్నడంతో సాగులో ఎరువుల వినియోగం తగ్గుతుందని తెలిపారు. వరి కొయ్యలను కాలిస్తే వాతావరణం కాలుష్యం అవుతుందని, భూమిలోని మిత్ర ఎరువులు చనిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎల్లయ్య, మధు, లింగయ్య, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూసారం నశించి, దిగుబడి తగ్గుతుంది

మద్దిరాల : రైతులు పొలంలోని వరి కొయ్యలను కాల్చడం వల్ల భూసారం నశించి, పంటల దిగుబడి తగ్గుతుందని వ్యవసాయ అధికారి అనీషారూహి అన్నారు. మంగళవారం కుంటపల్లి గ్రామంలో వరి కొయ్యలను కాల్చవద్దని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అయూషా, రైతులు మల్లయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడుతున్న వీబీకేను సస్పెండ్ చేయాలి



నిరసన తెలుపుతున్న మహిళా సంఘాల సభ్యులు

మద్దిరాల : వీబీకేను సస్పెండ్ చేయాలని రైతు సంఘం నాయకుడు మూరగుండ్ల లక్ష్మయ్య, మహిళా సంఘం సభ్యులు, రైతులు డిమాండ్ చేశారు. ముకుందాపురం గ్రామానికి చెందిన సంఘబంధం-1 వీబీకే ముదురుకోళ్ల రాజేశ్వరి అక్రమాలకు పాల్పడుతుందని వారు ఆరోపించారు. వీబీకేను సస్పెండ్ చేయాలని కోరుతూ మంగళవారం గ్రామంలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. అధికారులు విచారణ చేసి ఆమెను విధుల నుంచి తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు నాగమ్మ, విజయ, లక్ష్మి, రమ, రైతులు తదితరులు పాల్గొన్నారు.